నేటి దినపత్రిక
17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,22 జూలై 2024


# తిరుమలదేవి పేటకు చెందిన జన సైనికుడి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత



**మంగళగిరి/టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున 81 చెక్కులను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అందజేశారు.పోలవరం నియోజకవర్గానికి సంబంధించి 3 చెక్కులను ఇచ్చారు.టి. నరసాపురం మండలం, తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు జట్లా నాగ దుర్గారావు గత సంవత్సరం భద్రాచలం వద్ద జరిగిన ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆదివారం వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల చెక్కు నాగబాబు అందజేశారు.

ఈ సందర్భంగా కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటున్న పోలవరం నియోజకవర్గం శాశనసభ్యులు చిర్రి బాలరాజు కి,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయికి,మండల పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజుకి,కార్యదర్శి గెడ్డమణుగు రవికుమార్‌కి టి.నరసాపురం జనసైనికుల తరపున ధన్యవాదములు తెలుపుతున్నామని నాగ దుర్గారావు భార్య, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని, ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు సహకారం అందించాలని కోరారు.



# గోదావరికి మొదటి వరద ప్రమాద హెచ్చరిక

### ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి....జిల్లా కలెక్టర్, ఎస్పి

**కుక్కునూరు/వేలేరుపాడు,మేజర్‌న్యూస్:** భద్రాచలం వద్ద గోదావరి నదికి మొదటి వరద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురయ్యేగ్రామాలప్రజలను యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గోదావరి నదికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయినవెంటనే వేలేరుపాడు మండలంలోని వరద ప్రభావిత గ్రామాల ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని ఆదివారంరాత్రిజిల్లా కె.వెట్రి సెల్వి,ఎస్పీ కె.ప్రతాప్ శివకుమార్‌లతో కలిసి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈసందర్భంగాకలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూభద్రాచలంవద్ద గోదావరి వరద నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకుందని, వరద నీటిమట్టం పెరుగుతున్న స్థాయిని అనుసరించి ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయము చేసుకుని మిగిలినప్రాంతాలలో కూడా వరద కారణంగా ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకుతరలించి,వరదసహాయక కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. కుక్కునూరుమండలంలోని గొమ్ము గూడెం, లచ్చిగూడెం గ్రామాలకు కల్వర్టులు మునిగి రవాణా వ్యవస్థ స్తంభిస్తుందని, గొమ్ముగూడెంలోని 250 కుటుంబాలను దారాచారంలోని ఆర్అండ్ఆర్ కాలనీకి, లచ్చిగూడెం గ్రామంలోని 47 కుటుంబాలను కొండపై ఉన్న ప్రాంతంలో వరద ఉధ్రితి తగ్గేవరకు తాత్కాలిక వసతి కల్పించాలన్నారు. వారికి మూడు రోజులకు సరిపోయే విధంగాబియ్యం,అరకేజీ కందిపప్పు, అరకేజీ వంటనూనె,వాటర్ ప్యాకెట్లు, 5రకాల కూరగాయలు ప్రతీ కుటుంబానికి అందించాలన్నారు. అదేవిధంగా ఇటీవల పెదవాగువరదకారణంగాదెబ్బతిన్న వేలేరు పాడు మండలంలోని దెబ్బతిన్న గ్రామాల ప్రజలకు ఆహరం, త్రాగునీరు పూర్తిస్థాయిలో అందించాలన్నారు. వేలేరుపాడు మండలం అల్లూరినగర్‌లో పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు 15 టార్పాలిన్లు అందించడం జరిగిందని, మిగిలిన గ్రామంలో కూడా ఇళ్ళు దెబ్బతిన్న కుటుంబాలకు టార్పాలిన్లు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరద సహాయక కార్యక్రమాలలో ఎక్కడా ఏ విధమైన ఫిర్యాదులకు తావులేకుండా బాధితులను ఆదుకునేలా అధికారులు పనిచేయాలన్నారు.

# వరద ముంపు గ్రామాలను పరిశీలించిన ఎంపి పుట్టా మహేష్

కాలం చెల్లే మందులు ఎందుకు ఇస్తున్నారని ఆగ్రహం ..

సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశం...

ఎంపీ వెంట పర్యటనలో ఎమ్మెల్యేలు బాలరాజు, రోషన్ కుమార్





**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పెద వాగు ప్రాజెక్టుకు గండిపడి ప్రాజెక్టు కింది భాగాన ఉన్న గ్రామాలు ముంపునకు గురైయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. దీనిలో భాగంగా ఆదివారం ఏలూరు యంపీ పుట్టా మహేష్ కుమార్,పోలవరం యం ఎల్ ఏ చిర్రి బాల రాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, జిల్లా టిడిపి అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులుతో కలసి ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు గురించి స్వయంగా తెలుసుకున్నారు. వరదకు కొట్టుకుపోయిన రహదారుల వలన కాలి నడక గా వెళ్ళ లేని గ్రామాలలో ట్రాక్టర్ సహాయంతో చేరుకొని బాధితులకు మేమున్నాం అని భరోసా కల్పించారు. వరద ముప్పు తగ్గేవరకు పునరావాస కేంద్రాలను వదిలి వెళ్లొద్దని వరద బాధితులను విజ్ఞప్తి చేశారు. సహాయక చర్యలలో భాగంగా ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పేర్కొన్నారు. వరద బాధితులకు భోజన వసతి,వైద్యం,తాగు నీరు తదితర సౌకర్యాలు ఇప్పటికే కల్పించామని అన్నారు. వరద ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. వరద బాధితులకు కూరగాయలు,నిత్యావసర వస్తువులు పంచి పెట్టారు. వైద్య శిబిరాన్ని పరిశీలించిన క్రమంలో మరో నాలుగు రోజుల్లో కాలం చెల్లుతున్న మందులు కనబడటంతో ఈమందులు ఎందుకు ఇవ్వాల్సి వస్తోంది? అని వైద్య బృందంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులకు తగు సూచనలు జారీ చేశారు. మంచాలకు పరిమిత మైన వరద బాధిత రోగులను పరామర్శించారు.

భారీ వర్షాలకు పెదవాగు ప్రాజెక్ట్ గట్టు తెగి ముంపుకు గురైన బాధితులకు మెరక ప్రాంతాలలో శాశ్వత ప్రాతిప దికన ఇళ్ళు నిర్మిస్తామన్నారు. ముంపుకు గురైన 7పంచాయతీలలోని 12 గ్రామాలలో ఆరోగ్య సమస్యలు రాకుండా బ్లీచింగ్ చల్లి దోమ తెరలను, మందులను అదించాలని గ్రామ పంచాయతీ అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. ఢిల్లీ నుంచి ఫోన్ చేయగానే తక్షణం స్పందించి ఎటువంటి ప్రాణాపాయం జరగకుండా చర్యలు చేపట్టిన ఏలూరు జిల్లా అధికారులకు, పోలీసు యంత్రాంగాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. వరదల్లో చిక్కుకున్న వారి ప్రాణాలను హెలికాప్టర్ సహాయంతో కాపాడిన విపత్తు నిర్వహణ శాఖ వారిని ఎంపీ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాధితులకు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఆర్థిక సహాయంతో నిత్యావసర వస్తువులను స్థానికులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరూ భయపడవలసిన పనిలేదని, ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని. జిల్లా అధికార యంత్రాంగం బాధితులకు అండగా ఉంటుందని ఎంపీ మహేష్ పేర్కొన్నారు. ఎంపీ వెంట పర్యటనలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు,మాజీ ఎమ్మెల్యే గంటామురళీరామకృష్ణ,మండలపార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ తదితరులు ఉన్నారు.

# పెరుగుతున్న వశిష్ట గోదావరి నీటి ప్రవాహం

### ప్రజలు, మండల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**భీమవరం ,మేజర్ న్యూస్:** భారీ వర్షాలు, వరదలు మూలంగా తలెత్తే పరిణామాలను పక్కా ప్రణాళికతో సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఎటువంటి ప్రాణ, ఆస్తి, పశునష్టం జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ప్రజలంతా మరింత అప్రమత్తంగాతో ఉండాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి నది పరివాహక మండలాలు, లంక ప్రాంతాలు నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, ఆచంట, పెనుగొండ మండలాలపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. ప్రస్తుతం వర్షాలు ప్రభావం తగ్గుతున్నను, ఎగువన కురుస్తున్న వర్షాలు వలన వరదల రూపంలో జిల్లాకు ప్రమాదం వచ్చే అవకాశం ఉందని, అధికార యంత్రాంగాన్ని సంసిద్ధులను చేసామని, ప్రజలంతా అప్రమత్తంగా ధైర్యంగా ఉండాలన్నారు. వరదలు, వర్షాలు మరింత పెరిగితే ముంపుకు గురయ్యే గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు వచ్చుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే తుఫాన్ రక్షిత భవనాలు, ప్రభుత్వ భవనాలు సిద్ధం చేశామని, ప్రజలంతా పునరావాస, సురక్షిత ప్రాంతాలకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. భద్రాచలం, ధవలేశ్వరం గోదావరి నీటిమట్టాలు, రోజూ కురుస్తున్న వర్షాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అధికారులు ఎటువంటి సంకోచం లేకుండా ముందు పరిష్కారం చూపి, తర్వాత తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గోదావరి పరివాహక ఏటిగట్లను నిరంతరం నిఘా పెంచాలని, ఎక్కడైనా బలహీనంగా అనుమానాలు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక బస్తాలు, సర్వే భాదులు, వేదురు తడికలు, తదితర సామాగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావస కార్యక్రమంలో బాగంగా ప్రతి హ్యాబిటేషన్, ప్రతి పునరావాస కేంద్రానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను అందించాలన్నారు. పునరావాస కేంద్రాలలో త్రాగునీరు, భోజన ఏర్పాట్లును, జనరేటర్లు, మెడికల్ క్యాంపులు, సిబ్బంది, సిద్ధం చేయాలన్నారు. గోదావరి వరదే కాకుండా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు దృష్ట్యా అన్ని మండలాల తహశీల్దార్లు కూడా నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ, ప్రతి డివిజిన్ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని మండల తహాశీల్దార్లు కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు మూలంగా సంభవించే పరిస్థితులను అంచనావేస్తూ దానికి అనుగుణంగా చర్యలు వెనువెంటనే తీసుకోవాలన్నారు షట్టర్లు, గేట్లు, అవుట్ ఫాల్ స్లూయిజ్లు వంటి పనితీరును ఎప్పటి కప్పుడు పరిశీలిన చెయ్యాలని కన్జర్వెన్సీ అధికారులను ఆదేశించామన్నారు. లంక గ్రామాలు ఉన్న జిల్లాలో బోట్స్ మెన్స్ సొసైటీలను, మత్స్య కారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. వారి పడవలు, వలలు, ఇతర పనిముట్లను భద్రపరుచు కునేలా, ఎవరూ చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, అనధికార పడవలు గోదావరి, కాలవలపై వెళ్ళనీయ్యవద్దని, వేట బోట్లను సముద్రంలోకి వెళ్లకుండా చూడాలని మత్స్య శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎన్డిఆర్ఎఫ్, యస్డిఆర్ఎఫ్ బృందాలను జిల్లాలకు చేరుకోవాలని ఆదేశించామన్నారు. వరద ముంపు ప్రాంతాలలో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాది గ్రస్తులను, బెడ్ రెస్ట్ తీసుకుంటున్న పేషెంట్లను గుర్తించి అవసరమైతే దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేయాలని ఆదేశించామన్నారు. అనుకోని ఇబ్బందులు తలెత్తితే సమర్ధ వంతంగా ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా సన్నద్ధతగా ఉండేలా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.

# ఏలూరులోని తమ్మిలేరు పరివాహక ప్రాంతాలలో అప్రమత్తత

### పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ

### నగరంలో 4 పాయింట్ల వద్ద 24 గంటలు పర్యవేక్షణ చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** తమ్మిలేరు వరద దృష్ట్యా ముందస్తు చర్యగా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను ఆదివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఇతర సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన సాయినగర్, వైఎస్ఆర్ కాలనీ, ఎస్ఎంఆర్ నగర్, కొమడవోలు, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు,తమ్మిలేరు వెంట ఉన్న గట్టుల పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొని అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీచేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విఅధికారులతో మాట్లాడుతు 2019 లాగా వరద వస్తే అందుకు తగినవిధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ట పటిష్టను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు,తదితర సామాగ్రి సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడైనా గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రోక్లైనర్ ముందుగానే అందుబాటు లోకి తెచ్చుకోవాలన్నారు. వరద ప్రభావిత ప్రాంత కాలని వాసులతో ముందుగానే మాట్లాడి,వరద హెచ్చరిక లను అనుసరించి వారు సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంపై అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు. గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలనితెలిపారు. తమ్మిలేరురిజర్వాయర్‌లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో 4 పాయింట్లు వద్ద సంబంధిత అధికారులు 24గంటలు పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు.

ఇరిగేషన్ ఇంజనీర్లుతో పాటు నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆయా 4 పాయింట్లులో పర్యవేక్షణకు ఉంచాలన్నారు. సంబంధిత అధికారులు పేర్లు,ఫోన్ నెంబర్లతో సహా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. బాధితుల పునరావాసానికి మార్కెట్ యార్డ్,జూనియర్ కళాశాల ను ముందస్తుగా నిత్యావసర వస్తువులతో అందుబాటులో ఉంచాలన్నారు. వరద ప్రభావం వున్న ,లేకపోయినా ముందస్తు ఏర్పాట్లు చేయడంలో ఏమి నష్టం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ నాగిరెడ్డి గూడెం వద్ద తమ్మిలేరు వరద నీటిని విడుదల ముందు రెవెన్యూ పోలీసు అధికారులతో పాటు ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు.

అదేసమయంలో ఆటో ద్వారా మైక్ లో వరద ప్రమాదహెచ్చరికలనుఆయాప్రాంత వాసులకు తెలిజేయాలన్నారు. తమ్మిలేరు వరదకు సంబంధించి గతంలో సంభవించిన వరదలు, నీటి ప్రవాహాన్ని నిరోధించేందుకు గండ్లు ఏ ప్రాంతంలో చేసింది తదితర వివరాలను ఆయన ఆరా తీశారు. వీరి వెంటఆర్డీవో ఎన్ఎస్కెఖాజావలి, డిఎస్పీ ఈ.శ్రీనివాసరావు,ఇరిగేషన్ఇన్చార్జిఎస్ఈసిహెచ్ దేవప్రకాష్, డిఈ వై.అర్జునరావు,నగరపాలక సంస్థ కమీషనరుఎస్. వెంకటకృష్ణ, ఏలూరుతహాశీల్దారుమురార్జి,యంహెచ్‌వోడా.మాలతి తదితరులున్నారు.

## నేడు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు, జూనియర్ కాలేజీలకు సెలవు

**ఏలూరు, మేజర్ న్యూస్:** భారీ వర్షాల కారణంగా ఈనెల 22వ తేదీ సోమవారం ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు కాంపెన్సేటరీ సెలవుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలకు సెలవు గురించి ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంపెన్సటరి సెలవు ను తదుపరి ఆదేశాల మేరకు రాబోవు సెలవు దినాలందు ఏదైనా ఒకరోజు పని చేయవలసి ఉంటుందన్నారు.

## వరద ముంపు బాధిత ప్రాంతాల్లో 3 నెలల అడ్వాన్స్ రేషన్ సిద్ధం

**వేలేరుపాడు,కుక్కునూరు మండలాలకు 6,672 క్వింటాళ్ల బియ్యం, 19,820 కేజీల కందిపప్పు**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** వరద ముంపు బాధిత ప్రాంతాలైన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో మూడు నెలల అడ్వాన్స్ రేషన్ ను సిద్ధం చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. ఇప్పటికే జూలై మాసం రేషన్ పంపిణీ చేయగా, రానున్న రెండు నెలలు కూడా వేలేరుపాడు మండలంలో 2,606 క్వింటాళ్ల బియ్యం, 7627 కేజీల కందిపప్పు, కుక్కునూరు మండలంలో 4,066 క్వింటాళ్ల బియ్యం, 12193 క్వింటాళ్ల కందిపప్పు, ఆయా పునరావాస కేంద్రాల సమీపంలో నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిం దన్నారు. అదేవిధంగా వంట నూనెను కూడా స్టాక్ చేశామని తెలిపారు.

## కానిస్టేబుల్‌ను సత్కరించిన నరసాపురం సబ్ కలెక్టర్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** అగ్నిమాపక కేంద్రంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బి.వి.రమణకు గురువు పీతల సత్యనారాయణ ఆధ్వర్యంలో నరసాపురం సబ్ కలెక్టర్ డాక్టర్ ఎంఏ అంబరీష్ ఆదివారం సన్మానించారు, ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ డాక్టర్ ఎంఏ అంబరీష్ మాట్లాడుతూ బివి రమణ తన స్వగ్రామం పెనుగొండ మండలం ములపర్రు గ్రామంలో బీవి రమణ చారిటబుల్ ట్రస్ట్ , శ్రీ కృష్ణ సాయి సేవాసమితి ద్వారా ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ గుండె ఆపరేషన్లు, కంటి ఆపరేషన్లు చేయిస్తూ కరోనా సమయంలో సైతం ములపర్రు చుట్టుపక్కల గ్రామాల్లో 200 మందికి రెండు నెలల పాటు ఆహారం అందించినారు. అంతేకాకుండా పాలకొల్లులో రోడ్డు పక్కన ఉన్నవారికి శీతాకాలంలో రగ్గులు, దుప్పట్లు పంచి భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సొంతంగా కైలాస రథం (శాంతి రథం), ఫ్రీజర్ బాక్స్, అత్యవసరాలకు హాస్పిటల్ కి వెళ్ళుటకు టు వీలర్ మోటార్ సైకిల్ ని, అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. అనాధ శవాలకు దహన సంస్కారాలు కూడా చేస్తున్నారు. అతి త్వరలో 100 మంది ఉండేటట్లు అనాధలకు అనాధ ఆశ్రమం, 200 మంది పేదలకు నిత్య అన్నదానం ఏర్పాటు చేయనున్నారు అని అభినందించారు. ఈ విధంగా డిపార్ట్మెంట్ కు సమాజానికి అనేక సేవలందిస్తున్న బీవీ రమణకు పెనుగొండ ఎస్వికెపి , పితాని వెంకన్న జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డిసి హనుమంతరావు , పశ్చిమగోదావరి జిల్లా అగ్ని మాపక అధికారి బి శ్రీనివాసరావు , పాలకొల్లు సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వైవి జానకిరామ్ , ఫైర్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు బీవీ రమణ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు,

## నేడు జరగాల్సిన మీకోసం రద్దు

### ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీలకు సోమవారం సెలవు



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా సోమవారంజరగవలసిన ప్రజాసమస్యలపరిష్కారవ్యవస్థ "మీకోసం" రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అలాగే మండల,డివిజన్‌స్థాయిలోజరగాల్సినమీకోసం కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,అంగన్వాడీలకుకూడాసోమవారంసెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# విజయరాయిలో ఉచిత మెగా వైద్య శిబిరం



పెదవేగి, మేజర్ న్యూస్ :పెదవేగి మండలం విజయరాయి గ్రామంలోని గాంధీ నగర్‌లో ఆదివారం ఉదయం ఏలూరు ఆయుష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. షిరిడి సాయినాథ్ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా భక్త కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సాయిబాబా గుడి ఆలయ కమిటీ సభ్యురాలు, ఆర్గనైజర్ కోనేరు అమర వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచితంగా అందించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని ఆమె కోరారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ బలుసు ప్రసాద్, పి అప్పారావు డాక్టర్లు ప్రవీణ్, సాయి కృష్ణ, రమ్య, భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత నిత్యాన్నదానానికి రూ.4 లక్షల విరాళం



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అనుసంధాన శ్రీ ఒకుళ మాత నిత్య అన్నదాన ట్రస్ట్ కు భీమవరం మండలపర్రు గ్రామానికి చెందిన పాతూరి నాగ రామకృష్ణారాజు దంపతులు ఆదివారం ఉదయం శ్రీవారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 4లక్షల విరాళాన్ని సమర్పించారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన దాతలు ముక్కులు సమర్పించుకుని ఆలయ ఆఫీసు వద్ద విరాళాన్ని సిబ్బందికి అందించారు. దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు దాతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి విరాళా బాండ్ పత్రాలను ప్రసాదాలను అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 24 గంటల్లో జగన్నాధపురం హత్య కేసు నిందితుడి అరెస్టు






ద్వారకా తిరుమల, మేజర్ న్యూస్: ద్వారకాతిరుమల మండలంలోని జగన్నాధపురంలో ఈనెల 20 తేదీన జరిగిన హత్య కేసులో నిందితుడిని 24 గంటల్లో పోలీసులు అరెస్టు చేశారు. కొక్కిరిపాటి గంగాభవాని అనే మహిళకుకి జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కొక్కిరపాటి సుబ్బారావు తండ్రి మంగయ్య అనువానికి ఇచ్చి సుమారు 20 సంవత్సరాలు క్రిందట వివాహంజరిపారు. వారికి ఒక ఆడ,మగ సంతానం కలరు,కొక్కిరి పాటి సుబ్బారావు గత ఐదు సంవత్స రముల నుండి మందుకి బానిస అయ్యి ప్రతిరోజు మద్యం తాగి వచ్చి కొడుతూ ఉండేవాడు, అతను బాధలు పడలేక ఇద్దరు పిల్లలను తీసుకొని సుమారు ఒక సంవత్సరం క్రితం పుట్టింటికి వచ్చేసి అప్పటి నుండి పుట్టింటి వద్దనే వుంటున్నది .రెండు నెలల క్రితం గంగాభవాని కూతురికి వివాహం చేయగా ఈ వివాహం ముద్దాయి కి తెలియకుండా వివాహం జరగటం వలన ముద్దాయి తన భార్య మీద కోపం పెంచుకునట్లు అదేవిధంగా గంగాభవాని తన కూతురు వివాహం వలన కొంచెం ఆర్థికంగా భారం అయ్యి ఇక్కడే ఉండి రోజు కూలీ కి వెళ్తే ఆర్థిక సమస్యలు తీరవు అని భావించి కువైట్ వెళ్లి పని చేసుకొని డబ్బులు సంపాదించుకోవాలి అని భావించింది .ఈ నెల 20 వ తేదిన కువైట్ వెళ్ళుటకు అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉన్నది. సుబ్బారావు సుమారు పది రోజుల క్రితం తన భార్య కువైట్ వెళుతుందని తన కొడుకు ప్రేమ్ కుమార్ ద్వారా తెలుసుకున్నాడు. సుబ్బారావు తన భార్యను కువైట్ కు పంపించారని కోపంతో సుబ్బారావు మామయ్యను చంపితే తన భార్య వెనుకకు రాదా అని చెప్పి తన వెంట తెచ్చుకున్నటువంటి దుడ్డు కర్రతో తలపై కొట్టి చంపినట్లుగా రాబడిన సమాచారంప ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ లో కేసును నమోదు చేశారు. ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 207/2024 సెక్షన్ 103(1) భారతీయ నాగరిక సన్నిహిత ను ద్వారక తిరుమల ఇన్స్పెక్టర్ బి రవి కుమార్ దర్యాప్తును చూసి ఆదివారం ముద్దాయిని అరెస్టు చేశారు.24 గంటలలో ముద్దాయిని అరెస్టు చేసిన భీమడోలు ఇన్స్పెక్టర్ బి. రవికుమార్ నీ ద్వారకాతిరుమల ఎస్ ఐ జి సతీష్‌ని జిల్లా ఎస్పీ అభినందించారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్



నరసాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్టీమర్ రోడ్ లో షాపుల ఎదురుగా ఏర్పాటు చేస్తున్న ఇంటర్ లాకింగ్ బ్రిక్స్ పనులను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. రోడ్డు, ఫుట్పాత్కమధ్య ఉన్న ఖాళీలను ఇటుకలతో పూరిస్తున్నారు. వర్షాకాలంలో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షాకాలంలో బురద అవ్వకుండా ఇటుకలు వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో అన్ని షాపుల ఎదురుగా ఈ ఏర్పాట్లు చేసేందుకు మున్సిపల్ అధికారులు వ్యాపారులను సంసిద్ధం చేశారు. దీనిలో భాగంగా జరుగుతున్న పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం గోదావరి ఏటిగట్టును ఆయన పరిశీలించారు.

## నేటి సమాజానికి ఆదర్శ ఉపాధ్యాయులే విద్యార్థులకు స్ఫూర్తి

– ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్





ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : నేటీ సమాజానికి ఆదర్శ ఉపాధ్యాయులే స్ఫూర్తిగా నిలుస్తారని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి పదవి విరమణ చేసిన బొర్రా శాయరాజు కనకదుర్గ దంపతులను 1992-93 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు శ్రీహరిపురం శ్రీ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ , నాయకులు పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. పెనుమల్లి లిటిల్ ఫ్లవర్ ది లీడర్ విద్యాసంస్థల అధినేత బొర్రా చలమయ్య తల్లిదండ్రులు ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషిచేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,ఆలయ చైర్మన్ పరసా ఏడుకొండలు,సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, శొంటి నాగరాజు, మరీదురాఘవరావు,నారగానిచిరంజీవి,పరసా అని రుద్రుడు, రెడ్డిజగన్మోహన్రావు,చిలకలపల్లినాగరాజు,తులసిరాజు, మదన్మోహన్, చాణిక్య,ఈడే సుధాకర్,సాక్షి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన కోడి పండాలదిబ్బ కాలనివాసులు

### అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని పితాని హామి



పెనుగొండ, మేజర్ న్యూస్:పెనుగొండ పట్టణ టిడిపి సెక్రటరీ వేంద్ర రాము ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కోడి పందాలు దిబ్బ కాలనీ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణని కలిసి తమ కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన వీధి లైట్స్ వేయించమని, త్రాగు నీటి సౌకర్యం కల్పించమని పెనుగొండ పంచాయతీ సర్పంచ్ శ్యామలా సోనిశాస్త్రికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే జలజీవన్ మిషన్ లో భాగంగా ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు వేయించాటానికి ప్రతిపాదనలు పంపించామని,భూగర్భ డ్రైనేజీతో కూడినసిసి రహదారులకు ప్రతిపాదనలు సిద్ధంచేయమనిఅధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చామని అవి త్వరలోనే నెరవేరుతాయని హామి ఇచ్చారు. దీనిపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి పితానికి చిరు సత్కారం చేసి , ఎమ్మెల్యే పితానిసత్యనారాయణకు,టిడిపి సెక్రటరీ వేంద్ర రాముకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనివాసులు చవక నరసింహరావు,వి.త్రినాధ్ ,జద్దు ధనరాజు,కుక్కల ఏడుకొండలు, మారిశెట్టి వీరన్న, వేంద్ర శ్రీను, సిహెచ్.తులసి కృష్ణ, సాయి రెడ్డి, నక్కా ఆదినారాయణ మరియు కాలనీ యూత్ వంశీ, మారుతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో ప్రాణాపాయ స్థితిలో బెంగాలీ కార్మికుడు



పెనుగొండ ,మేజర్ న్యూస్:పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి పొట్ట చేత పట్టుకుని పొలం పనుల కోసం ఆంధ్రప్రదేశ్ వస్తున్న బెంగాలీ కార్మికుల ప్రాణానికి భద్రత లేకుండా పోయింది. ఆదివారం దేవ గ్రామంలో పంట చేను ఊడ్పుల కోసం ఆకుతీస్తున్న కార్మికుని వేలిపై రక్తపింజరి అనే ప్రమాదకరమైన విషపు పాము కాటుకు గురైన కార్మికుడి కి పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. ఈ విషయం తెలిసి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేతా గోపాలన్ కార్మికుడిని కలిసిన అనంతరం ఆసుపత్రి వైద్యులు పి. భాస్కర రావును కార్మికుడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన కార్మికుని వేలు రెండు అంగుళాలు విష ప్రభావంతో నల్లబడిందని అవసరమైన తక్షణ వైద్యం అందిస్తున్నామని తెలిపారు.విష ప్రభావానికి మెదడు, మూత్రపిండాలు దెబ్బతినవచ్చని రక్తపువాంతులు కూడా చేసుకోవచ్చునని తెలిపారు. శరీరంలోకి వెళ్లిన విష ప్రభావాన్ని అంచనా వేసి అవసరమైన వైద్య సహకారం కోసం ఇతర ఆసుపత్రులకు సూచిస్తామన్నారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఇటీవలే వడలి గ్రామ సమీపంలో పాము కాటుకు గురైన బెంగాలీ కార్మికుడు మృతి చెందాడని, ఇతను రెండో వ్యక్తన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాము కాటుకు గురవుతున్న బెంగాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు, చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్రులో నాయకర్ దంపతులకు ఘనసన్మానం



నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ : మండలంలోని కొప్పర్రు గ్రామంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ దంపతులనుఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలిశెట్టి గణేశ్వరరావు, మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యేను గురు పౌర్ణమి పురస్కరించుకుని గ్రామస్తులంతా ఘనంగా సత్కరించారన్నారు. ఈ సందర్భంగా అన్న సమారాధన పోలిశెట్టి జి జి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేగా ఆలయానికి విచ్చేసిన నాయకర్ కు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పత్తి లక్ష్మీ సంపూర్ణ, రావూరి సురేష్, పోలిశెట్టి జగన్నాదం, బోనం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి బాబులు, కంచర్ల బాబులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





మండవల్లి,మేజర్‌న్యూస్:గురు పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పలు గ్రామాల్లో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారుదీనిలో భాగంగా మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమంలో ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ గురజాడ ఉదయ శంకర్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.
వేడుకల్లో భాగంగా ముందుగా ఆలయంలో గణపతి పూజ, శ్రీ గురు దత్తాత్రేయ పూజ, అనంతరం శ్రీచండీ పరాదేవత అమ్మవారికి పంచామృత, పలరస, చందన, భస్మ, హరిద్ర ,కుంకుమ అభిషేకం తదుపరి చండీ హోమం కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా జరిగాయి.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు తదితరులు పూజలు నిర్వహించారు.అదేవిధంగా ఓం మౌజాయ ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక సీఎన్ఆర్ గార్డెన్స్ లో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. దానికి ఆశ్రమ నిర్వాహకులు శ్రీదేవి, సత్యనారాయణ డాక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. కైకలూరు లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద కమిటీ అధ్యక్షుడు కొణిజేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి ముందుగా గురు హోమం నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## సామూహిక లలిత పారాయణం, కుంకుమ పూజలు



పాలకొల్లు, మేజర్‌న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామి దేవస్థానం నందు గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారి ఆలయంలో డా.నంబూరి భాగ్యలక్ష్మి అధ్యర్యం లో సనాతన గ్రూపు పాలకొల్లు వారిచే సామూహిక లలితా పారాయణ ఏకాహోము, కుంకుమ పూజలు నిర్వహించారు, 20వ తేదీ సా.6 గం. నుండి 21,తేదీ సా.6 గం వరకూ ఈ కార్యక్రమం జరిగింది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు,

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు





ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం మండలంలోని షిరిడి సాయిబాబా ఆలయాల్లో పలు హిందూ దేవాలయాల్లో సాయిబాబా విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలోని నూతనంగా ఏర్పాటు చేసిన సాయిబాబా ఆలయంలో నిర్వాహకులు ఆధ్వర్యంలో ఉదయం నుండి పలు అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు చేశారు.అలాగే ద్వారకాతిరుమల సాయిబాబా ఆలయంలో నిర్వాహకులు పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు సాయిబాబా కీర్తనలతో భజనలు నిర్వహించారు. పావులూరువారి గూడెం ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ క్రమంలో బోళ్ల శ్రీనివాసరావు,గంట అచ్యుతరామయ్య,పలువురు కమిటీ సభ్యులు భక్తులకు అన్న సమారాధన కార్యక్రమంలో ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు.

# ఎమ్మెల్యే నాయకర్‌కు వినతి పత్రం అందించిన ఆశా వర్కర్లు



నరసాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు ఆదివారం ఆశ వర్కర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని గతంలో చేసిన ఆందోళన ఫలితంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మినిట్స్ కాపీని కూడా ఎమ్మెల్యేకి అందజేశామని తెలియజేశారు.సీఐటీయూ నరసాపురం పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆశ యూనియన్ నాయకురాలు ఎండీ బేగం మాట్లాడుతూ అసెంబ్లీలో ఆశాల సమస్యల మీద చర్చించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఆశ వర్కర్లు చాలా కాలంగా ప్రజానీకానికి వివిధ రకాల సేవలను అందిస్తున్నారని అయినప్పటికీ వారి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## గాయపడిన వైసీపీ నేతకు గుడాల గోపి పరామర్శ



పోడూరు , మేజర్ న్యూస్ : మండలంలో పెనుమదం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బొడ్డు బాబీ ఇటీవల బైక్ ప్రమాదానికి గురయ్యారు, విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి బాబీ ఆరోగ్యం అడిగి తెలుసుకొని పరామర్శించినపాలకొల్లు వైసిపి నియోజకవర్గ ఇంచార్జిగుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)వీరితో పాటు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ , విన్సెన్ బాబు , కొల్లు వెంకట్రావు , అడబల సత్తిబాబు , సురేష్ , కోరుకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### చిన్న వెంకన్న ఆలయానికి హనుమాన్ వాహనం బహుకరణ





ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:చిన్నవెంకన్న ఆలయానికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారరు.హనుమాన్ వాహనాన్ని ఆలయానికి బహుకరణగా అందించారు. ఆలయ ఒక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలనుసమర్పించారు.అధికారులుస్వామి జ్ఞాపికను అందించారు.

## కుక్కునూరు, వేలేరుపాడులో

## త్రాగునీటి అవసరాలకు ప్రత్యేక ఏర్పాట్లు



వేలేరుపాడు, మేజర్ న్యూస్: భారీ వర్షాలు, వరదలు కారణంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో త్రాగునీటి అవసరాలకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ ఆర్. సత్యనారాయణ తెలిపారు. ఇటీవల ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావితమైన 12 గ్రామాల్లో గత మూడు రోజులుగా 2 లక్షల వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశామని ఆలాగే 8 ట్యాంకుల ద్వారా రోజుకు 18 ట్రిప్పులు నీరు సరఫరా చేశామని తెలిపారు. ప్రస్తుతం గోదావరి వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని మరో 14 నివాసిత ప్రాంతాలకు వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయడంతోపాటు వేలేరుపాడు శివకాశీపురంలోని ఎస్టీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో 50 వేలు వాటర్ ప్యాకెట్స్ తోపాటు ఇతర నిత్యావసర వస్తువులు సిద్ధం చేశామన్నారు. కుక్కునూరు మండలం దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీ పునరావాస కేంద్రంలో ఇప్పటికే 5 బోర్లు పంపింగ్ చేశామని ఒక మోటారును కూడా ఏర్పాటు చేశామని, ఇక్కడ పునరావాస కేంద్రంలో 13 టెంపరరీ మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు



కైకలూరు, మేజర్ న్యూస్, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానందు ఈరోజు ఆదివారం అయినందున వివిద ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకొని వారి వారి మొక్కుబడులను చెల్లించుకొని, నైవేద్యములు సమర్పించుకొని తీర్ధ ప్రసాదములు స్వీకరించినారు. భక్తులకు ఏవిదమైన అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి తగిన ఏర్పాట్లు చేసినారు. అనంతరం ఒక భక్తుడు దెందులూరు మండలం, పోతుమర్రు గ్రామ పంచాయితీ, కేధారం గ్రామానికి చెందిన కాళ్ళ అప్పారావు శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానానికి 500 గ్రాములు వెండి కూజా బింది, మరియు గోకర్ణపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోకర్ణేశ్వరస్వామి వారి దేవస్థానానికి 500 గ్రాములు వెండి కూజా బింది కానుకగా సమర్పించినారు. వారి కుటుంబ సబ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించి శేషవస్త్రములతో సత్కరించి తదుపరి తీర్ధ ప్రసాదములు అందజేసినరాని ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. వి. గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ అమ్మవారి ఉపప్రధాన అర్చకులు పేటేటి పరమేశ్వరరావు, మరియు శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు పాలపర్తి శ్రీహరి ఆలయ సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న సేవలో మంత్రి కొండపల్లి



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం సాయంత్రం దర్శించుకున్న,రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన,సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆలయానికి విచ్చేసిన ఆయనకి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతంపలుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి శేష వస్త్రాన్ని స్వామివారి ప్రసాదాలను అందించారు. ఆలయ డిఇఓ మరియు ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, నటరాజ్ స్వామి వారి జ్ఞాపికను అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మొగతడకల శ్రీనివాసరావు,పోలిన శ్రీను, మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, రేగంటి రాంబాబు, మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి), తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నూజివీడు ఆర్యవైశ్య 'నేత'గా చిన్నం



నూజివీడు, మేజర్ న్యూస్ : నూజివీడు మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులుగా వాసవి క్లబ్ జిల్లా నాయకులు, ఆర్య వైశ్య ప్రముఖులు చిన్నం శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాడు జరిగిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మానేపల్లి సతీష్,కోశాధికారిగా తటవర్తి కుమార వెంకటేశ్వర రావు ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు. నూతన కమిటీ నాయకులుగా ఎన్నికైన వీరిని ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు దోసపాటి రాము, ఆర్య వైశ్య నాయకులు మాటూరి ప్రసాద్, వాసవి క్లబ్ నూజివీడు అధ్యక్షులు వనమా వెంకటేశ్వర రావు తదితరులు అభినందించారు.